ప్రజలకు కలెక్టర్ 'దీపావళి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

కృతికా శుక్లా, కలెక్టర్

దీపావళి పండగ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రజలకు శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటేనే చీకటిపై వెలుగు చెడుపై మంచి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండగ అని జిల్లా కలెక్టర్ అన్నారు. దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. దీపావళి పండగ జరుపుకునే సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పండగ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

కర్షకుల ఇంట కానరాని 'కాంతులు'

- మెట్టలో కరువు పరిస్థితుల మధ్య అల్లాడుతున్న వైనం
- పట్టించుకోని ప్రభుత్వం
- డెల్టా ప్రాంతంలో తగ్గుతున్న దిగుబడులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే పండుగల్లో దీపావళి ఒకటి. ఆనందోత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే ఈ పండుగ ఈ సారి కూడా పూర్తిగా కళ తప్పింది. కరువు పరిస్థితులు ప్రభావంతో జిల్లాలో మెట్ట మండలాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దింతో రైతులు భారీగా నష్టపోయారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో కష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు.

ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి పంటలు

వెంటాడుతున్న కరువు

తుని, రౌతులపూడి, కోటనందూరు, తొండంగి, జగ్గంపేట, గండేపల్లి తదితర మెట్ట మండలాల్లో సాగునీరు అందక కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. వర్షాలు లేకపోవడంతో ఈ ఏడాది ఖరీఫ్ లో ఆలస్యంగా నాట్లు వేశారు. వేసిన పంటకు లోటు వర్షపాతం వల్ల పూర్తిస్థాయిలో సాగునీరు అందలేదు. మరోవైపు జలాశయాల ద్వారా సక్రమంగా సాగునీరు పారలేదు. దాంతో వేల మంది రైతులు పంటలు వేసినప్పటికీ ఎండిపోయాయి. తాళ్లూరు లిఫ్ట్, సుబ్బారెడ్డి సాగర్, ఏలేరు ద్వారా ఏటా సాగునీరు అందేది. ఈసారి ఆ పరిస్థితులు లేకుండా పోయాయి. తాళ్లూరు లిఫ్ట్ అధికారుల నిర్లక్ష్యంతో మరమ్మత్తులకు గురైంది. సుబ్బారెడ్డి సాగర్ పెండింగ్ పనుల వల్ల సక్రమంగా నీరు రాలేదు. ఏలేరు ఆధునికరణ గత నాలుగేళ్లుగా చేపట్టకపోవడంతో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ కాలువలు అధ్వాన్నంగా తయారవడంతో శివారు భూములకు సాగునీరు అందలేదు.డెల్టా ప్రాంతాలయిన పిఠాపురం, గొల్లప్రోలు, యూ. కొత్తపల్లి, జగ్గంపేట పెద్దాపురం తదితర మండలాల్లో సుమారు 50 వేల ఎకరాల్లో ఈసారి దిగుబడులు బాగా తగ్గిపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా సామర్లకోట, కరప, కాజులూరు, తాళ్లరేవు తదితర మండలాల్లో ప్రస్తుతం కోతలు మొదలయ్యాయి. ఏదోరకంగా గట్టెక్కామని రైతులు ఊపిరి పీల్చుకోగా సాగునీటి సమస్యల వలన భారీగా దిగుబడులు తగ్గిపోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇలా ఏటా కర్షకులను పుట్టెడు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ సారి మరీ సమస్యలు ఎక్కువైన నేపథ్యంలో అన్నదాతల ఇంట దీప కాంతులు లేక పండగ వెలవెల బోయే పరిస్థితులు నెలకొన్నాయి. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన అన్ని కుటుంబాల్లోనూ చీకటి ఆవహిస్తోంది. వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడులు నష్టపోతున్న తరుణంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారు. పశుగ్రాసానికి కూడా కటకటలాడే పరిస్థితి వచ్చింది. రైతుల కుటుంబాల్లో వెలుగు ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో దీపావళి ఊపు ఉత్సాహం గ్రామాల్లో కనిపించడం లేదు.

వెలవెలబోతున్న టపాసుల దుకాణాలు

దీపావళి ఊపుగా లేదు. జనం కష్టాల్లో ఉన్నందున ఆసక్తి కనబర్చడం లేదు. పండుగ అంటేనే పెదవి విరిచే పరిస్థితి వచ్చింది. జనం కూడా టపాసులపై దృష్టి పెట్టడం తగ్గించారు. చేతిలో చిల్లిగవ్వ లేని జనం టపాసులు కొనే పని తప్పిందనుకుంటున్నారు. ఏదేమైనా కొందరు సంపన్నులకే ఇపుడు దీపావళి పరిమితమైంది. సామాన్యుడి కుటుంబంలో దీపావళి కాంతులు మాయమయ్యాయనే చెప్పాలి.దాంతో టపాసుల దుకాణాలు కొనేవారు కరువై వెలవెల బోతున్నాయి.వారికి సైతం ఉపాధి దూరమైన పరిస్థితి ఏర్పడింది.

'ప్రజా రక్షణ భేరి' జయప్రదానికి పిలుపు

- ఈనెల 15 న 'చలో విజయవాడ'
- పోస్టర్లు ఆవిష్కరించిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-తాళ్లరేవు

తాళ్లరేవులో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

విజయవాడలో ఈనెల 15న జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు కె.ఎస్.శ్రీనివాస్, సిపిఎం మండల కమిటీ కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల భవనంలో శనివారం వళ్ళు రాజుబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని ఓడించాలని, బిజెపిని సపోర్ట్ చేసే అన్ని పార్టీలను ఓడించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాడాలని, దానికోసం సిపిఎంని బలపరచాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా పోలవరం అభివృద్ధి ఆగిపోయిందని, పోలవరం నిర్వాసితులకు పరిహారం నేటికీ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా రక్షణ భేరి లో భాగంగా మూడు ప్రాంతాల వారీగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సుయాత్ర చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లు చేశారు. కరెంటు యూనిట్ రూ.1కే ఇవ్వాలని, యూనిట్ 300 యూనిట్ల వరకు ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని, గ్యాస్ రూ.400 కే ఇవ్వాలని, రూ.60కే పెట్రోల్ అందించి, ఇసుక ఉచితంగా ఇవ్వాలని డిమాండ్లు చేశారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చలో విజయవాడ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలెపు ఈశ్వర రావు, దడాల అబ్బులు, దుప్పి అదష్టదీపుడు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, బీర వెంకటేశ్వరరావు, పులుపుకూర కష్ట, మురమళ్ళ శ్రీను, దడాల సత్తిపండు, ఉబ్బన శ్రీనివాసు పాల్గొన్నారు.

విరవలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

పిఠాపురం : ప్రజా రక్షణ భేరి భాగంగా ఈనెల 15న సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కె.సింహాచలం పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని విరవ పి హెచ్సి కాలనీ కమ్యూనిటీహాల్ వద్ద శనివారం చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరించారు. సింహాచలం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న అన్యాయంపై, అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణభేరి యాత్ర ముగింపుగా ఈనెల15న విజయవాడలో నిర్వహించే బహిరంగసభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు హాజరువు తున్నారని ఈ బహిరంగ సభను ప్రజలంతా జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు దడాల నాగ వెంకటలక్ష్మి, డెక్కల లాజరు, బుల్లబ్బాయి, రాఘవ, బాబి, చంటి, నాగేశ్వరావు సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దాపురం

మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వీర విష్ణు చక్రం

రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇనుకొండ వీర విష్ణు చక్రం అన్నారు. స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్బికెల్లో ఏర్పాటుచేసే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు ధాన్యం రవాణాచార్జీలు, గోనెసంచులు, హమాలి చార్జీలు కూడా అందిస్తారన్నారు. ఎడిఎ నల్లి దైవకుమార్ మాట్లాడుతూ రబి సీజన్ కు సంబంధించి ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఎరువులు ,విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ కోటి మాట్లాడుతూ సమీకృత పశువుల దానా పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశువుల మేతగా అజోల్లా, సుబాబుల్ విరివిగా పండించాలన్నారు. ఎఒ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఆర్బికె పరిధిలో వంట నమోదు చేసి ప్రతి రైతుకి ఎకనాలెడ్జ్మెంట్ ఇవ్వాలన్నారు. ఉద్యాన అధికారి ఎన్.సుజాత మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందించే పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎన్.ప్రసాద్, ఆర్బికెల సిబ్బంది పాల్గొన్నారు.

భూమి రీ సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నం గ్రామంలో నిర్వహిస్తున్న భూమి రీ సర్వే పనులను శనివారం సాయంత్రం ఆర్డిఒ జె.సీతారామారావు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు గ్రామ పరిధిలో పూర్తి చేసిన భూ సర్వే రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జితేంద్ర, ఆర్బిపట్నం సొసైటీ ప్రెసిడెంట్ నల్లల నాగేంద్రబాబు, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వే రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డిఒ సీతారామారావు

వల్లభ స్వామి ఆలయానికి రూ.2.7 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో శంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.2,13,690, అన్నదాన విరాళాల ద్వారా రూ.52,817,కేశఖండన ద్వారా రూ.4,080 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒపులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, సిబ్బంది గ్రామస్తులు సేవలందించారు.

'కోరమాండల్ ' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కాకినాడరూరల్

కోరమాండల్ మహిళా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ బోండా సూర్యారావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమండల్ మహిళా క్లబ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి, శ్రీదేవి, లక్ష్మీ సజన, మోహిని కుమారి, పద్మ, విజయలక్ష్మి, డాక్టర్ గుబ్బల లక్ష్మణ ప్రసాద్, అడబాల రత్న ప్రసాద్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-యంత్రాంగం

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆజాద్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.

కాకినాడ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు అమూల్యమైనవని జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం విధాన గౌతమి సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి అందించిన సేవలకు గుర్తుగా ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారని, మైనారిటీ, వెనుకబడిన వర్గాల విద్య, జాతీయాభివద్ధి, సంస్థల బలోపేతానికి ఆయన విశేష కషి చేశారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ రెహమాన్ ఖాన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడరూరల్ సర్పవరం జంక్షన్ లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో విద్యా వేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ని రిటైర్డ్ ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, పండితుడు, భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రి అయిన అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న జన్మించారని అన్నారు. ఆయన జయంతినిజాతీయ విద్యా దినోత్సవం గా 2008 నుంచి జరుపుకుంటున్నామని అన్నారు. మహిళలకు విద్యా అవకాశాలను కల్పించడంతోపాటు 14 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఉచిత విద్యను అందించారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో విద్యావ్యవస్థను అభివద్ధి చేయడంలో విద్యా వేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ ముఖ్యమైన పాత్ర పోషించారని అన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు స్కాలర్షిప్, స్టైఫండ్లు ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. భారతరత్న పురస్కారాన్ని అందుకున్న ఆజాద్ విద్యారంగంపై మక్కువ కలిగి సమాజంలో మరింత సోదర భావాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారనితెలిపారు. తొలుతుగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, జీ .కష్ణమోహన్, రాఘవరావు, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

కాకినాడరూరల్ స్థానిక రూరల్ వైసిపి కార్యాలయంలో కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో భారతరత్న విద్యావేత్త, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు సభ్యులు నూరుకుర్తి రామకష్ణ, కాకినాడ జిల్లా వాకఫ్ బోర్డు అధ్యక్షులు రెహమాన్ ఖాన్, వాకఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి కరీం బాషా, నేమాం సర్పంచ్ రామదేవ్ సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొని అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **పెద్దాపురం** మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ జ్యోతీ రాణి, డిఇఇ ఆదినారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి

కాకినాడ రూరల్ వైసిపి కార్యాలయంలో ఆజాద్ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

ప్రయోగాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

జీవశాస్త్ర ప్రయోగాలపై వర్క్షాప్

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక రామారావుపేటలో ఎసిటి సైన్స్ సెంటర్లో శనివారం టెన్త్ విద్యార్థులకు జీవశాస్త్ర ప్రయోగాలపై వర్క్ షాప్ నిర్వహించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆకు అడ్డుకోత వంటి ప్రయోగాలు విద్యార్థులతో జీవశాస్త్ర ఉపాధ్యాయులు బి.వెంకటకృష్ణ చేయించారన్నారు. రాజమహేంద్రవరం మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తాతాజీ విద్యార్థులకు మానవ అంతర్నిర్మాణ శాస్త్రం 3 డి విజువల్ గా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారన్నారు. ఈ వర్క్ షాప్లో కృష్ణమూర్తి, రొంగల అరుణ్ కుమార్, కూనిరెడ్డి రవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుటుంబసభ్యులకు వృద్ధురాలి అప్పగింత

ప్రజాశక్తి -కరప

కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నతాతీలుతదితరులు

మతిస్థిమితం లేక ఇంటి నుంచి వచ్చి కరప గ్రామం చేరుకున్న ఒక వృద్ధురాలను ఆదరించి కుటుంబ సభ్యులకు అప్పగించి వారు మానవ త్వాన్ని చాటుకున్నారు. వివరాలు ఇవి.. గత ఆదివారం వృద్ధురాలు కారపురెడ్డి అప్పయ్యమ్మ తప్పిపోయి కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ నుంచి కరప చేరుకుంది. రెండు రోజులు వర్షంలోనే ఉండిపోవడంతో వృద్ధు రాలిని కరప మాజీ సర్పంచి పోలిశెట్టి తాతీలు చేరదీశారు. వృద్ధురాలికి రెండు రోజుల నుంచి అనారోగ్యంగా ఉండటంతో నడకుదురులో ఉంటున్న దేవుబాబికి చెప్పారు. ఆయన వృద్ధురాలికి సపర్యలు చేశారు. పోలిశెట్టి తాతీలు వృద్ధురాలు దగ్గర ఉన్న పింఛను తీసుకుంటున్న ఐడి నెంబర్ ఉండడంతో మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థకు విషయం తెలియజేశారు. ఆమె చిరునామా దొరికే వరకు నడకుదురు జనావళి వృద్ధాశ్రమం శ్యామ్ సహాయం కోరగా ఆయన వారి ఆశ్రమంలో వృద్ధురాలికి ఆశ్రయం కల్పించారు. మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు వృద్ధురాలి కుటుంబ సభ్యుల చిరునామా తెలుసుకొని వారి సమాచారం తెలియ జేశారు. శనివారం అప్పయ్యమ్మను కుటుంబ సభ్యులకు తాతీలు, బాబి తదితరులు అప్పగించారు.

ఘనంగా దీపావళి, బాలల దినోత్సవాలు

ప్రజాశక్తి-కాకినాడరూరల్

కాకినాడ సర్పవరం జంక్షన్లో ఉన్న స్వాతి స్పీచ్ అండ్ హియరింగ్ కేర్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలిసి శనివారం దీపావళి మరియు బాలల దినోత్సవ వేడుకలు స్వాతి స్పీచ్ అండ్ హియరింగ్ కేర్ సెంటర్ అధినేత శ్రీను నాయక్ నిర్వహించారు. శ్రీను నాయక్ ఆధ్వర్యంలో చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి ముందుగా దీపాలు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, ఫ్యాషన్ డ్రెస్ కాంపిటీషన్ ఒటి కార్యక్రమాలు నిర్వహించారు. సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం - సామర్లకోట రహదారిలో సుధా ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటుచేసిన దీపావళి బాణసంచాసామగ్రి అమ్మకాల దుకాణాలను శనివారం ఆర్డిఒ జె.సీతారామారావు ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన దుకాణదారుల లైసెన్సులను, దుకాణాల వద్ద అగ్ని ప్రమాద నివారణ ఏర్పాట్లను పరిశీలించి దుకాణదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జితేంద్ర, ఎస్ఐ వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవులో 66 దుకాణాలకు అనుమతి

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలంలో దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయించేందుకు 66 దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు తాళ్లరేవు తాహశీల్దార్ ఎస్.పోతురాజు ఆర్ఐ పి.రవితేజ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సుంకరపాలెం జంక్షన్లో 38, నీలపల్లి లో20, తాళ్లరేవులో 7, జీ.వేమవరంలో బాణసంచా సామగ్రి తయారీ కేంద్రంలో ఒక షాపుకు అనుమతులు ఇచ్చామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి దుకాణానికి 3 మీటర్ల దూరం ఉండాలన్నారు. ఇసుక, నీరు, మంటలను ఆర్పే యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. రేకుల షెడ్డులో మాత్రమే దుకాణాలు వేయాలన్నారు.

9వ వార్డులో స్వచ్ఛ దీపావళి

ప్రజాశక్తి-పెద్దాపురం

మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు ఆధ్వర్యంలో స్థానిక 9 వ వార్డులో శనివారం స్వచ్ఛ దీపావళి- శుభ దీపావళి నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు మాట్లాడుతూ దీపావళి రోజున మట్టి ప్రమిదలను, ప్రకతి సహజమైన రంగులను ఉపయోగించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను పూర్తిగా తిరస్కరించాలన్నారు. దీపావళి రోజున మన వల్ల ఏర్పడిన వ్యర్థాలను శుభ్రపరచటమే కాకుండా తడి- పొడి చెత్త లను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలో శానిటరీ సెక్రటరీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ మేస్త్రిలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజలకు టిడిపి మేనిఫెస్టో వివరిస్తున్న మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి

జిల్లాలో పలుచోట్ల టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు కార్యక్రమం శనివారం నిర్వహించారు.

కరప వైసిపి పాలకులు ప్రజల సమస్యలను గాలికివదిలేశారని, అవినీతి, అక్రమాలు, అరాచకాలే తప్పా చేసిన అభివద్ధి శూన్యమనిరూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్య నారాయణమూర్తి విమర్శించారు. శనివారం మండలంలోని ఉప్పలంక గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి-జనసేన పార్టీల నాయకులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి, జనసేన అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలపై విస్తత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పరిశీలికులు కుడిపూడి సత్తిబాబు, మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బుంగా సింహాద్రి, జనసేన రాష్ట్ర కార్యదర్శి పొలసపల్లి సరోజ, క్లస్టర్ ఇన్చార్జిలు గండి వెంకటేశ్వరరావు, షేర్ నూకరాజు, మల్లాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** జగన్ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటుతున్నాయని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ వర్మ అన్నారు శనివారం వర్మ అధ్యక్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన ఇంటికి మన వర్మ ఆశీర్వదిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పాడ గ్రామంలో నాయకర్ కాలనీ, కొత్తపట్నం గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి వర్మ ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ జగన్ పాలనలో నిత్యావసర, విద్యుత్ ఛార్జీలు బాదుడు, పెరిగిన వంట గ్యాస్, అన్ని రంగాలు, వర్గాలు వారిని ఇబ్బందులకు ఎలా గురి చేశారో అవన్నీ వివరించారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** మండలంలోని గుర్రంపాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకం పెట్టిన ప్రమాణ పత్రాలను జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పంపిణీ చేశారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు పడాల ధర్మరాజు ఇటీవలే గుండెకు స్టంట్ వేయించుకోవడంతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, గుర్రంపాలెం మాజీ ఎంపిటిసి సభ్యులు పడాల ఈశ్వరరావు, షేక్ వల్లి, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి పడాల బాలాజీ, జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కూసుమంచి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



కలిసే ముందుకు
టిడిపి, జనసేన రాజకీయ జెఎసి నిర్ణయం

నేరాలు ఘోరాలు

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - గోకవరం

స్థానిక సంజీవయ్యనగర్‌కు చెందిన డొంక రఘుపతమ్మకు చెందిన తాటాకు ఇల్లు శనివారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో కట్టుబట్టలతో మిగిలిన వృద్ధురాలిని ప్రభుత్వం ఆదుకుని తగిన నష్ట పరిహారం చెల్లించాలని స్థానికులు కోరారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల సమీపంలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రంగంపేట మండలం ఎస్‌టి రాజాపురానికి చెందిన బురిడి వెంకటరమణ (62) జిఎస్ఎల్ మెడికల్ కళాశాలలో విధులు ముగించుకుని తిరిగి ఇంటికి వెల్లడానికి జాతీయ రహదారి డివైడర్ ఎక్కుతుండగా భీమవరం నుంచి కాకినాడ వెళుతున్న కారు వేగంగా ఢీ కొట్టింది. దీంతో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందింది. అదేవిధంగా జిఎస్ఎల్ ఆసుపత్రి సమీపంలో దేవరపల్లికి చెందిన అంబటి సుబ్బారావు (74) అనే వృద్ధుడును వ్యాన్ ఢీ కొనడంతో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన క్షతగాత్రుడిని రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ ప్రమాదాలపై రాజానగరం ఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ స్తంభం కూలి వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

నాగులపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభం శనివారం కూలి వృద్ధురాలు కాలుకు తీవ్ర గాయమైంది. స్థానికులు తెలిపిన వివరాలు నాగులపల్లి గ్రామంలో ప్రకారం విద్యుత్ స్తంభం పడిపోయేలా ఉందని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో విద్యుత్ స్తంభం వృద్ధురాలైన చింతపల్లి సూర్య చక్రం పడడంతో ఆమె తీవ్ర గాయాలపాలైంది.ఆమెను వైద్యం కోసం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి నారాయణరెడ్డి జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లోను ఫిర్యాదు చేస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో పురోహితునికి గాయాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ బండారులంక దంగేటి వారి పాలెం సెంటర్లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పురోహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అమలాపురం నుంచి విజయవాడ వెళుతున్న బైపాస్ ఎక్స్‌ప్రెస్ అంబాజీపేట నుంచి వస్తున్న కె.జగన్నాధపురం గ్రామానికి చెందిన పురోహితున్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆయనకు తీవ్రమైన గాయాలయ్యాయి. అంబాజీపేట మండలం మాచవరం పౌరోహిత్యానికి వచ్చి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయాల పాలైన అతనిని అమలాపురం ఏరియా ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

గ్రామాల్లో సారాన్ని అరికట్టాలి

ప్రజాశక్తి-పిఠాపురం

గ్రామాల్లోని సారాన్ని అరికట్టాలని ని మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్ సూర్యనారాయణ కోరారు. మద్యపానం అనే నరకాసురుడు అరికట్టిన నాడే ప్రజలకు నిజమైన దీపావళి అని అన్నారు. విరవాడ గ్రామంలో మద్యం నరకాసురుడు దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యాన్ని ప్రభుత్వాలు అరికట్టిన రోజే ఎన్నో కుటుంబాలలో వెలుగులు నిండుతాయని ఆ రోజే అసలైన దీపావళి అని అన్నారు. గ్రామాల్లోని సారాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు కె శివ,కె నాగ వెంకట లక్ష్మి, అప్పలరాజు,సూర్యకాంతం, నాగేశ్వరావు, రాజు, రాగం బంగారం తదితరులు పాల్గొన్నారు. మద్యం మాదకద్రవ్యాల అనే నరకాసురుని వధించినప్పుడే ప్రజలకు నిజమైన దీపావళి అని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు అన్నారు. సింహాద్రిపురం గ్రామంలో మద్యపాన నరకాసురుడు బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు పాల్గొన్నారు.

'వైసిపి కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలి'

ప్రజాశక్తి-కాట్రేనికోన

వైసిపి విజయానికి కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఎ పొన్నాడ సతీస్ కుమార్ సూచించారు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఐదు నెలలు ఎన్నికల సమయం కాబట్టి కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. 15 నుంచి 20 వేల ఓట్ల మెజార్టీతో మూడోసారి తాను ఎంఎల్ఎగా విజయం సాధించడం ఖాయం అని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, జెడ్‌పిటిసి నేల కిషోర్ కుమార్, యేడిద చక్రపాణి రావు, నడింపల్లి సూర్యనారాయణ రాజు, సంసాని నాగేశ్వరరావు, నాతి సత్యనారాయణ, సానబోయిన నాగేశ్వరరావు, గంటి సుధాకర్, కాశి హనుమంతరావు, నల్లా బేబీజానకీ పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో భారీ అన్నదానం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం పాత అగ్రహారం ఓడలరేవు సమీపంలో దుర్గాదేవి ఆలయం వద్ద శనివారం భారీ అన్నదానం నిర్వహించారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

ప్రజా మద్దతుతో మోగిన 'ప్రజా రక్షణ భేరి'

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

జిల్లాఓ ప్రజా మద్దతుతో ప్రజా రక్షణ భేరి మోగింది. అసమానతలు లేని అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, లౌకికవాదం అనే నినాదంతో సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర చేపట్టిన విషయం విదితమే. ఉమ్మడి జిల్లాలో మూడు రోజుల పాటు యాత్ర జరిగింది. ఈ యాత్రలో భాగంగా జిల్లా కేంద్రాలతో పాటు కొన్ని ప్రాంతాల్లో బహిరగ సభలు నిర్వహించారు. ఈ సభలకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వినతిపత్రాల ద్వారా తమ సమస్యలను యాత్ర దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రశ్నించడంతో పాటు రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీల తీరును నాయకులు ఎండగట్టారు. ప్రజలను ఆలోచింపచేసేలా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు.

స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తున్న వైసిపి ప్రభుత్వ తీరును విమర్శించారు. ప్రత్యామ్నాయ విధానాలను వివరించి సిపిఎం రూపొందించిన ప్రజా ప్రణాళికను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రణాళికే ప్రధాన అజెండా కావాలని పిలుపునిచ్చారు. యాత్రలో

భాగంగా జిల్లాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి అవకాశాలను గుర్తు చేయటంతో పాటు మతతత్వ పార్టీలతో పొంచి ఉన్న ప్రమాదంపై ప్రజలను అప్రమత్తం చేశారు. ఈనేపథ్యంలో ఈనెల 15వ తేదీన విజయవాడలో జరగబోయే ప్రజారక్షణ భేరి కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు సిద్ధమవుతున్నారు.

ఐఎబి నిర్వహణపై పాలకుల చిత్తశుద్ధి కరువు

రబీ సాగుకు కీలకమైన ఐఎబి సమావేశం నిర్వహించడంతో పాలకులకు చిత్తశుద్ధి లోపించిందనే అభిప్రాయం రైతులలో వ్యక్తమవుతోంది. జిల్లాలో రబీ సాగు సుమారు 4.50లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుంది. ఆ మేరకు పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తారు. అయితే ప్రతి సారి గోదావరిలో నీటి లభ్యత కొంత అపసవ్యంగానే ఉంటూ వచ్చింది. ప్రతి ఏటా డిసెంబరు నుంచి మార్చి వరకు గోదావరిలో వరద నీటి లభ్యత 45 టిఎంసిలుగా ఉంటుంది. తాజా లెక్కల ప్రకారం ఇప్పటికే ధవళేశ్వరంలో నాలుగు టిఎంసిల నీరు నిల్వ ఉండగా, పోలవరం ప్రాజెక్టులో 14 నుంచి 16 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నట్టు తెలుస్తోంది. దీనిని అంచనా వేసి ముందస్తుగా రైతులకు తాజా పరిస్థితులను వివరించి ఆ మేరకు పంట ఏ మాత్రం సాగు చేయాలి, వంతుల వారీ విధానం ఎలా అమలు చేయాలి, సీలేరు నుంచి ఎంత మేర జిల్లాలకు రాబట్టాలనే అంశంపై ప్రతీసారి పటిష్ట ప్రణాళిక అంటూ ఉంటూ వచ్చేది. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా రబీసాగుకు ముందస్తుగానే నీటిపారుదల సలహా సంఘ సమావేశాన్ని ఏర్పాటుచేసేవారు. మంత్రులు, ఎంఎల్ఎలు కీలక నిర్ణయాలు తీసుకునేవారు. అయితే ఇప్పటి వరకూ ఈ సమావేశంపై అధికార యంత్రాంగం స్పష్టత ఇవ్వలేదు. ప్రజా ప్రతినిధులకు చొరవ లేకపోవటం విమర్శలకు దారి తీస్తోంది.

నత్తనడకన ధాన్యం కొనుగోలు

జిల్లాలో ధాన్యం కొనుగోలు నత్తనడకన సాగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకూ జిల్లాలో 11.3 శాతం కోతలు పూర్తికాగా 2104 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో 25 శాతానికిపైగా కోతలు పూర్తయినట్లు రైతులు, రైతు సంఘాలు చెబుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం నిబంధనలు ప్రధాన అడ్డంకిగా మారటతో పాటు గోనె సంచులు లేక గతేడాది పడిన ఇబ్బందులను రైతులు గుర్తు చేసుకుంటున్నారు. మరో వైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందనే వార్తలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. దీంతో త్వరిత గతిన విక్రయించేందుకు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2184 కాగా రూ.1600 నుంచిరూ.1700 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అధికార యంత్రాంగం చొరవ చూపించాల్సి ఉంది. ఇప్పటికే తీవ్ర వర్షాభావంతో కొన్ని చోట్ల పంటనష్టం కాగా మరి కొన్ని చోట్ల దిగుబడిపై తీవ్ర ప్రభావం కన్పించింది. ఈ పరిస్థితుల్లో ధర కూడా లభించకపోతే అప్పులే మిగులుతాయనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. ప్రతికూల పరిస్థితులు ఎదురై వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోకుండా బరకాలు అందించాలని, కొనుగోళ్లు వేగవంతం చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

రహదారులపై పశువుల తిష్ట

ప్రజాశక్తి-కాట్రేనికోన

ప్రధాన రహదారిలో రోడ్డుపై తిష్ట వేసిన పశువులతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాత్రి, పగలువేళల్లో పశువుల సంచారంతో రాక పోకలకు ఆటంకం కలుగుతోంది. పగలు, రాత్రి వేళ వాహన దారులు, చిరు వ్యాపారులు, ప్రయాణికులు పనులు ముగించుకొని హడావుడిగా ఇళ్లకు వెళ్లే సమయంలో గ్రామీణ ప్రాంతాల వాసులకు ప్రతి రోజు ఈ సమస్య వేధిస్తోంది. సరిగ్గా రోడ్డు మధ్యలో పశువులు తిష్టవేసి వచ్చి పోయే వాహనాలకు స్పీడు బ్రేకర్లుగా తయారవుతున్నాయి. వీటిని తప్పించుకు పోవాలంటే ప్రజలకు గగనమవుతోంది. ప్రధాన కూడళిలో, గ్రామల ప్రధాన రోడ్ల మధ్యలో గంటల తరబడి ఇవి నిలబడడం, పడుకోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ఆందోళన చెందుతున్నారు. రాత్రి పూట దగ్గరికి వచ్చేంత వరకు పశువులు పడుకున్నది అర్థం కాని పరిస్థితి. వాహనాలు రాత్రిపూట కొద్దిగా వేగంగా వెళుతున్న సమయంలో పశువులు గుంపులు గుంపులుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో వాహనాలు తిరగబడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాల వద్ద అమ్ముకోవాటానికి సిద్ధంగా ఉంచిన అరటి పళ్ళు, తోపుడు బండ్లపై ఆకుకూరలు, కూరగాయలు, పలు రకాల పండ్లను తింటూ పాడు చేస్తున్నాయని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్లపైకి వచ్చి యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇప్పటికైనా వాటి యజమానులు జాగ్రత్తలు తీసుకునే విధంగా అధికారులు కట్టడి చేయాలని గ్రామ ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు.


రోడ్లపై గుంపులుగా పశువుల సంచారం

యానాం వార్తలు

ప్రజలకు ఎంఎల్ఎ దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-యానాం

దీపావళి పండగ సందర్భంగా యానాం, పరిసర ప్రాంత ప్రజలకు స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు.ప్రజలందరూ పండగను సంతోషంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు.

చిట్ ఫండ్ కేసును పరిష్కరించాలి

ప్రజాశక్తి - యానాం

యానాంలో పదేళ్లుగా అతీగతీ లేకుండా పోయినా రూ.10కోట్ల చిట్ ఫండ్ మోసం కేసును సత్వరమే పరిష్కరించి నష్టపోయిన బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని మాజీ ఎంఎల్ఎ వెలగా రాజేశ్వరరావు శనివారం డిమాండ్ చేశారు. కొంతమంది బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇటీవల ఒక మహిళ యానాం వంతెన పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుందన్నారు. కేసు పరిష్కారంలో ఇంకా కాలయాపన చేస్తే బాధితులతో కలిసి పోరాటం చేస్తామని రాజేశ్వరరావు హెచ్చరించారు.

పారిశుధ్యం మెరుగుదలకై టిడిపి, జనసేన ర్యాలీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం గ్రామంలో నెలకున్న పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని డిమాండ్ చేస్తూ శనివారం టిడిపి, జనసేన పార్టీలు సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ధవళేశ్వరం పంచాయితీ నుంచి అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆ సెంటర్లో ధర్నా చేపట్టారు. తక్షణమే పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకుకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైసిపి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడ్డ ఏకైక పార్టీ వైసిపి, ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని తిమ్మాపురం గ్రామ సర్పంచ్, జెన్‌టియుఎ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బెజవాడ సత్యనారాయణ అన్నారు. తిమ్మాపురం గ్రామం ఆయన కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై టిడిపి నాయకులు చర్చకు సిద్ధమా సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ బురద జల్లే కార్యక్రమాల్లో భాగంగా ప్రతీరోజు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ మండలం, కాకినాడ సిటీ, రమణయ్యపేట, శెట్టిబలిజి రామాలయం వీధి, డోరు నెం. 70-2-134/ఎ కాపురస్తులు పిల్లి నూకరాజు గారి కుమారుడు పిల్లి వీరబాబు గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటుకు చెందిన ది. 14-3-2006వ తేదీన కాకినాడ సబ్‌రిజిస్ట్రారులో రిజిస్ట్రీ కాబడిన **దానపట్టా దస్తావేజు 3763/2006** ను జిరాక్స్ నిమిత్తం ది. 2-11-2023వ తేదీన తన ఇంటి నుండి కాకినాడ సిటీ సినిమా రోడ్డులో గల జ్యోతుల మార్కెట్ దగ్గర గల జిరాక్స్ షాపునకు తీసుకొని వెళ్లుచుండగా పడిపోయినవి. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

పి.సూర్యకళ, అడ్వకేట్
బ్రాహ్మణ అపార్ట్‌మెంట్ (జి1)
రిలయన్స్ పెట్రోలు బంకు దగ్గర, కచేరిపేట
కాకినాడ, సెల్: 9652977441

అక్రమ మైనింగ్ ఆరోపణలు నిరాధారం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండపేట మండలం కేశవరంలో గ్రావెల్ అక్రమ మైనింగ్‌పై ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన నాయకుడు వేగుళ్ల లీలా కృష్ణ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని వ్యవసాయ సాగు సలహా మండలి చైర్మన్ పుట్ట కృష్ణమూర్తి అన్నారు. శనివారం నల్లూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి అక్రమ మైనింగ్ జరుగలేదని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర రావు వెళ్లి కేశవరంలో ఆ ప్రదేశాన్ని పరిశీలించి వచ్చారన్నారు. అప్పుడు ఎటువంటి వివాదాలూ జరగ లేదన్నారు. ఎంఎల్ఎ వేగుళ్ల, లీలా కృష్ణ అక్కడికి వెళ్లడానికి పోలీస్ రక్షణ కోరడం వల్ల వారిని గృహ నిర్బంధం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో జగనన్న కాలనీలు, పుంత రహదారుల అభివృద్ధికి కేశవరం నుంచి గ్రావెల్ తరలిస్తుంటే అక్రమ మైనింగ్ ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ కురుపుడి ఉదయశ్రీ రాంబాబు, మార్ని పూసబ్బు, కురుపూడి భువనేశ్వరి, కందు కూరి దావీద్, సిద్దాని సూరి బాబు, కురుపూడి శివ శంకర్, ఖండవిల్లి సుబ్రహ్మణ్యం, కె.రాంబాబు తదితరుల పాల్గొన్నారు.

ద్వారపూడి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం-ద్వారపూడి రోడ్డు నిర్మాణ పనులను ఎంపిపి ఉండమట్ల వాసు, రోడ్డు భవనాల శాఖ జెఇ సూర్యనారాయణతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్ మేడపాడు వంతెన నుంచి మండపేట వంతెన వరకు సుమారు 6 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. తాపేశ్వరం, ఇప్పనపాడులో 2.5 కిలోమీటర్లు సిసి రోడ్డు కాగా మిగిలిన 3.5 కిలోమీటర్లు బిటి రోడ్డుగా, ఇప్పనపాడు నుంచి మేడపాడు వంతెన వరకు పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం మెహర్ బాబా ఆశ్రమం వద్ద బిటి రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. మధ్యలో వదిలేసిన సిసి రోడ్లు కలపడంతో పాటు కాలువలలో నీరు తగ్గిన అనంతరం వంతెనల నిర్మాణ పనులు చేపడతామన్నారు.

CHANGE OF NAME

My Old name is **Ch.BHAVANI,** Wife of **CHINTAPALLI SATYA-NARAYANA.** My New name and Changed name is : **CHINTAPALLI BASANTHI.**

Door No.78-7-9, behind Gowthami School, Park Road, Gandhipuram -3, Rajamahendravaram Urban, Cell: **98495 79593.**

ఘనంగా మౌలానా ఆజాద్ జయంతి

ప్రజాశక్తి-అమలాపురం

భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి శనివారం అమలాపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అమలాపురం పట్టణంలోని గొల్లగూడెంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ పాఠశాలలో ఆయన విగ్రహానికి వైసిపి, టిడిపి, జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్, వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పిచారు. టిడిపి అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి గంటి హరీష్ బాలయోగి, మైనార్టీ అధ్యక్షుడు షేక్ షరీఫ్, ఆశెట్టి ఆదిబాబు, ఫర్హత్ హుస్సేన్, ముక్రం హుస్సేన్, బాబ్జి, కాలేషావలీ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

అబ్దుల్ రెహమాన్ ఖాన్, తండ్రి : నజీముద్దీన్ ఖాన్, డోర్ నెం.8-264, పెద్ద మసీదు వీధి, సమిశ్రగూడెం గ్రామం, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా అను నేను ఇందుమూలంగా యావన్మందికి సంబంధిత అధికారులకు తెలియజేయునది ఏమనగా విశాఖపట్నం ఆఫీస్ వారు జారీచేసిన నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.Z2763766, తేది.02.11.2023న సమిశ్రగూడెం నుండి నిడదవోలు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైనా దొరికినచో నాకు అందచేయవలెను.సెల్ : 9014670572

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ మండలం, కాకినాడ సిటీ, రమణయ్యపేట, శెట్టిబలిజి రామాలయం వీధి, డోరు నెం. 70-2-134/ఎ కాపురస్తులు పిల్లి నూకరాజు గారి కుమారుడు పిల్లి నరసింహరాజు గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటుకు చెందిన ది. 14-3-2006వ తేదీన కాకినాడ సబ్‌రిజిస్ట్రారులో రిజిస్ట్రీ కాబడిన **దానపట్టా దస్తావేజు 3762/2006** ను జిరాక్స్ నిమిత్తం ది. 2-11-2023వ తేదీన తన ఇంటి నుండి కాకినాడ సిటీ సినిమా రోడ్డులో గల జ్యోతుల మార్కెట్ దగ్గర గల జిరాక్స్ షాపునకు తీసుకొని వెళ్లుచుండగా పడిపోయినవి. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

పి.సూర్యకళ, అడ్వకేట్
బ్రాహ్మణ అపార్ట్‌మెంట్ (జి1)
రిలయన్స్ పెట్రోలు బంకు దగ్గర, కచేరిపేట
కాకినాడ, సెల్: 9652977441

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-మండపేట

జగనన్న పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని వైసిపి మండపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. ద్వారపూడిలో శనివారం నిర్వహించిన గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, ఎంపిపి ఉండమట్ల వాసు, రూరల్ వైసిపి కన్వీనర్ పిల్లా వీరబాబు, సత్తి రాంబాబు, పోతుల రాంబాబు, తుల శేషారావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి తోట

'ఎంపిఎస్'లో దీపావళి సంబరాలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఎంపిఎస్ కళాశాలలో శనివారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజంలో మంచిని అందరికీ పంచాలని దుర్గుణాలను విడనాడాలని సందేశం ఇచ్చేదే దీపావళి అని ఎంపిఎస్ కళాశాల కరెస్పాండెంట్ సెక్రటరీ వల్లూరి చిన్నారావు అన్నారు. ప్రతి పండుగను ఒక సంబరంగా ఎంపిఎస్‌లో నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. విద్యార్థినులు రంగవల్లులు వేసి దీపాలను అలంకరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ దేవళ్ల సాయిగంగాధర్, స్కూల్ ప్రిన్సిపల్ గణేష్ పాల్గొన్నారు.

వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

T.R.O.P. No. 44/2023

Between:
Palika Surya Kumari ...**Petitioner**
AND
Vasamsetti Satyanarayana and Others ...**Respondents**

R-2: Valu Durga Babu, S/o. Krishna, Hindu, aged 38 yrs, D.No. 2-191, Durgamma Veedi, Sarapavaram, E.G.Dt., ...**2nd Respondent**

పై నెంబరు ట్రాన్స్‌ఫర్ O.P. లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 16-11-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై O.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు O.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.బాల భాస్కర్
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
10-11-2023 సెల్: 9848346752

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 120/2020

Between:
ముప్పిడి కొండారెడ్డి -వాది
మరియు
ముప్పిడి సత్యనారాయణరెడ్డి -ప్రతివాది

To:
ముప్పిడి సత్యనారాయణరెడ్డి, S/o. వెంకటరెడ్డి, 44 సం॥లు, వ్యాపారం, డో.నెం. 1-5-22, మంగయమ్మరావుపేట, 2వ వీధి, పిఠాపురం, పిఠాపురం మండలం.

పై నెంబరు దావాలో వాదిగారు ఎన్నిసార్లు బేటాను కట్టిననూ ప్రతివాది అయిన మీరు అందుకోకుండా తిప్పివేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారంగా ఈ ప్రకటన పూర్వకముగా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 20-11-2023వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు** మీరు స్వయముగా గాని, లాయరు కృతముగా గాని పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజు కాని యెడల దావాను మీ పరోక్షమున తీర్మానించెదరని తెలియజేయడమైనది.

సయ్యద్ మహబూబ్ ఆలి
పిఠాపురం వాది తరపు న్యాయవాది
11-11-2023 పిఠాపురం

PUBLICATION

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Dr. B.R.Ambedkar Konaseema Dist, Amalapuram

ARBEP No. 331 of 2021 in **ARC No. 95 of 2017**

Between:
Shriram City Union Finance Co., Ltd., Ravulapalem Branch, rep. by its GPA holder ...**D.Hr**
Vs
Merla Lakshmipathi & Others ...**J.Drs**

1st J.Dr: Merla Lakshmipathi, S/o. Satyanarayana, D.No. 1-16, Anjaneyaswami Temple Street, Merlapalem, Atreyapuram Mandal.

The above named D.Hr company has instituted the above ARBEP against you, and the same stands posted **to 21-11-2023 at 10.30 A.M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 A.M and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the Orders of the Hon'ble Court)
D.V.V.S.MURTHY
Amalapuram Advocate, Amalapuram
Dt.10-11-2023 Cell: 9848344577

PUBLICATION

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Dr. B.R.Ambedkar Konaseema Dist, Amalapuram

ARBEP No. 134 of 2021 in **ARC No. 2 of 2014**

Between:
Shriram City Union Finance Co., Ltd., Penugonda Branch, rep. by its GPA holder ...**D.Hr**
Vs
Ravi Venkata Krishna Rao & Others ...**J.Drs**

2nd J.Dr: Ravi Subbalakshmi, W/o. Venakta Krishna Rao, D.No. 2-195, Antervedi, Sakhinetipalli Mandal.

The above named D.Hr company has instituted the above ARBEP against you, and the same stands posted **to 28-11-2023 at 10.30 A.M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 A.M and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the Orders of the Hon'ble Court)
D.V.V.S.MURTHY
Amalapuram Advocate, Amalapuram
Dt.10-11-2023 Cell: 9848344577

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

T.R.O.P. No. 47/2022

Between:
Kakkala (Seshavarapu) Tabitha ...**Petitioner**
AND
Kakkala Lova Raju and Others ...**Respondents**

R-2: Kakkala Srinu, S/o. Simhachalam, Hindu, aged 28 years, R/o. Marripudi Village, Rangampeta Mandal, East Godavari District ...**2nd Respondent**

పై నెంబరు ట్రాన్స్‌ఫర్ O.P. లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-11-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై O.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు O.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **డోకల శ్రీనివాసరావు**
10-11-2023 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

D.O.P. No. 41/2022

Between:
Chitrapu Abulu, S/o. Dharmayya, Christian, aged 35 years, R/o. 2-23, Ashokanagaram, Bobbililanka Village, Sithanagaram Mandal, East Godavari District, JCJ Rajamahendravaram ...**Petitioner**
AND
Chitrapu (Kalabathula) Sumalatha, W/o. Chitrapu Abulu, d/o. Kalabathula Venkatesu, Christian, aged 33 years, R/o. Jegurupadu Village, Kadiyam Mandal, East Godavari District, JCJ Rajamahendravaram. ...**Respondent**

పై నెంబరు గ్రంధంలో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 17-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంధంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంధంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **డోకల శ్రీనివాసరావు**
10-11-2023 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 107/2023

Between:
1. మద్దిపాటి బుల్లిరాజు, తండ్రి: కాశీ విశ్వనాథం, డోర్ నెం. 15-1-28, బాపూజీ నగర్, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా - 534350. **-వాది**

మరియు

1. తవ్వా పద్మావతి & ఒకరు
-ప్రతివాద్లు

టు:
2వ ప్రతివాది: మాగ్మా హౌసింగ్ ప్రయివేట్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచి తరుపున మేనేజర్, తిలక్ రోడ్డు, శ్రీనివాస నగర్ రోడ్, గాంధీపురం, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువించుచున్నారు. కావున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 23-11-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియడల పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 23-11-2023

మేడూరి వి.యస్.కె.శ్రీనివాస్
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:09-11-23 సెల్: 9491713905

ప్రకటన

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కాకినాడ

O.S. No. 326/2023

Between:
కట్ట లక్ష్మి **-వాది**
మరియు
బిత్రా లోవరాజు మరియు వగైరాలు **-ప్రతివాద్లు**

To:
1) బిత్రా లోవరాజు, S/o. బిత్ర వీర వెంకటలక్ష్మి, వయస్సు 40 సం॥లు, R/o. డో.నెం. 6-1-10, వెంకటేశ్వర స్కానింగ్ సెంటర్, దంటువారి వీధి, కాకినాడ.
2) బిత్రా జానికుమారి, W/o. లోవ రాజేష్, వయస్సు 35 సం॥లు, R/o. డో.నెం. 6-1-10, వెంకటేశ్వర స్కానింగ్ సెంటర్, దంటువారి వీధి, కాకినాడ.
-ప్రతివాదులు

పై నెంబరు దావాలో మీరు ప్రతివాదులు అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు/ సమన్లు జారీ చేసిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని ఆర్డరు వేసియున్నారు. పై నెంబరు దావా పై కోర్టు వారి ఎదుట ది. 08-12-2023వ తేదీ వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట పై తేదీన అనగా మీరు **ది. 08-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కముజు శ్రీనివాసరావు, అడ్వకేట్
డోర్ నెం.8-21, పోస్టాఫీసు వీధి
ఇంద్రపాలెం, కాకినాడ
సెల్: 9908265647